

కొండ్రపోల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

## తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం

దామరచర్ల, నవంబర్ 14: మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపు కోసం ఆయన తనయుడు ఎన్‌బీఆర్ పౌండేషన్ చైర్మన్ నల్లమెతు సిద్ధార్థ నిరంతరం కృషి చేస్తున్నారు. మంగళవారం ఆయన మండలంలోని రాళ్లవాగు తండా, కొండ్రపోల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అందరితో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. మీకు పెన్షన్లు, 24గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా అనేక పథకాలు అందుతున్నాయా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. తికారు గుర్తుకు ఓటేసి తన తండ్రి నల్లమోతు భాస్కర్‌రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



అడవిదేవులపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అడవిదేవులపల్లి, నవంబర్ 14: బీఆర్‌ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, స్థానిక సర్పంచ్ సుజాత, మొల్కచర్ల ఎంపీటీసీ కుర్ర క్రాంతి, మాజీ ఎంటీసీ కుర్ర పూల్‌సింగ్‌ల ఆధ్వర్యంలో ఈ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అమలు కాని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే ఉన్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మహిళలకు రూ.3వేల భృతి, రూ.400కే సిలిండర్, ఆసరా పింఛన్ల పెంపుదల, రైతుబంధు పెంపు, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం వంటి పథకాలను బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్రీను, రవి, రంగా, శ్రీను, లక్ష్మణ్, బాలు, బాలాజీ, నరేష్, శంకర్, స్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**CHANGE OF NAME**
★I, VIJAYAMMA, W/o. Rama Krishna Naik Guguloth. H.No. 5-73, Kappala Kunta Thanda (V), Mellacheruvu (M), Suryapet Dt., T.S. Have Changed My Name to Gugulothu Kowsalya For all Future Purposes.
NT-314957

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# అభివృద్ధిని చూసి.. ఆదరించండి

- సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నాం
- రాష్ట్రంలో పండుగగా మారిన వ్యవసాయం
- కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మొద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- దామరచర్ల మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



కొండ్రపోల్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

దామరచర్ల, నవంబర్ 14: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రాళ్లవాగుతుండా, కొండ్రపోల్, చర్లతండా, పర్స్యూనాయక్ తండా, బండావత్‌తండా, గేరితండా, సొంగతండా, మిట్టగూడ, దిలావర్‌పూర్ గ్రామాల్లో ప్రగతి యాత్రను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ మండలంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. రోజుకు 24 గంటల కరెంటుతో రాష్ట్రంలో వ్యవసాయం పండుగగా మారిందని, రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు ఇచ్చి ప్రతి ఒక్కరిని ఆదుకున్నట్లు చెప్పారు. గతంలో ఎవరైనా గ్రామానికి పది లక్షల రూపాయలు ఇచ్చినారా ఆలోచించాలని ప్రజలను కోరారు. ప్రతి తండాకు రూ.3కోట్ల నుంచి రూ.5కోట్ల వరకు అభివృద్ధి పనుల కింద ఖర్చు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తండాలకు స్వపరిపాలన తెచ్చి ప్రగతిని సాధించేలా చేసింది కేసీఆరే అని అన్నారు. గతంలో పడ్డ కష్టాలను ఒక్కసారి గుర్తు తెచ్చుకొని ఓటు ఎవరికి వేయాలో నిర్ణయించుకోవాలన్నారు. అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తూ ఆదుకుంటున్న తనను తిరిగి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోఅన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. మత్స్యకారులకు 45లక్షలతో చేపపిల్లలను పంపిణీ చేశామన్నారు. గొర్రె కుర్మల కుటుంబాలకు 124యూనిట్లకు గాను 62యూనిట్లకు గొర్రెలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగుతాయని, రానివారు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. తిరిగి తనను గెలిపిస్తే కేసీఆర్ అధికారంలోకి రాగానే మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

### అవగాహన లేని వారు ఏం చేస్తారు...

ప్రతిపక్ష నాయకుల కల్లిబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గతంలో ఇక్కడ నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈ ప్రాంతం మీద అవగాహన లేని నాయకులు వచ్చి ఏంచేస్తారని ప్రశ్నించారు. కొండ్రపోల్‌కు రెండు ఎంపీపీ, ఏఎంసీ చైర్మన్ పదవులు ఇచ్చి సముచిత స్థానం ఇచ్చినట్లు తెలిపారు. కొండ్రపోల్ గ్రామంలో మిగిలిన పోడు భూముల పట్టాలను ఇప్పించే బాధ్యత తనదేనని అన్నారు. కొంత మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలను బెదిరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మీకు అండగా నేనున్నానని, భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎవరి ప్రచారం వారు చేసుకోవాలని, తీర్పు ప్రజల నిర్ణయానికి వదిలేయాలన్నారు.

### నీరాజనం

బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరావు మంగళవారం చేపట్టిన ప్రగతి ప్రచార యాత్రకు ప్రజలు అధికంగా హాజరయ్యారు. అన్ని గ్రామాల్లో పూలమాలలతో, మహిళలు బొట్టు పెట్టి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. గ్రామాల్లో కోలాటాలతో, నృత్యాలతో, పటాకులు పేలుస్తూ ర్యాలీలు నిర్వహించారు. కొండ్రపోల్ గ్రామంలోని శివాలయంలో, ఎస్సీ కాలనీలో రామాలయంలో పూజలు నిర్వహించారు. తండాలలో గిరిజనులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. చర్లతండాలో దివ్యాంగుడికి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను అందించి ఓటును అభ్యర్థించారు. అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. డీసీఎంఎస్ చైర్మన్ డీ నారాయణరెడ్డి, ఏఎమ్‌సీ చైర్మన్ బైరం సంపత్, వైస్ చైర్మన్ కే వీరకోటిరెడ్డి, జెడ్పీటీసీ ఆంగోతు లలిత, సర్పంచ్‌లు పొన్నానాయక్, ఆడావత్ ఆనంద్, పోలేని నవ్య, నాయకులు సుబ్బారావు, ప్రభాకర్, అరుణ, లింగరాజు, బాలసత్యనారాయణ, మిడతపల్లి సైదులు, పరంగి సురేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొండ్రపోల్‌లో ఎన్నికల ప్రచారానికి హాజరైన జనం



కొండ్రపోల్‌లో దివ్యాంగుడికి కరపత్రం ఇచ్చి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

# బీఎల్‌ఆర్.. అవాస్తవాలు మానుకో

- బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పక్కన రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడుఅన్నభీమోజు నాగార్జునచారి

మిర్యాలగూడ, నవంబర్ 14: మిర్యాలగూడ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని అవాస్తవ ప్రచారం చేయడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీఎల్‌ఆర్ మానుకోవాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలు, పట్టణం అభివృద్ధి చెందాయని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ఇటీవల ఓ ఛానల్‌లో ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై అవాస్తవాలు చెప్పారని అన్నారు. ఆయన పార్టీ చేయబోయే అభివృద్ధి ఏంటో చెప్పుకోవాలే కానీ వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని హెచ్చరించారు. బీఎల్‌ఆర్ దిగజారుడుతనానికి ఇది నిదర్శమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని దాచేపల్లి మండలానికి చెందిన బీఎల్‌ఆర్ 1994లో ఓ ట్రాన్స్‌పోర్ట్‌లో గుమస్తాగా పనిచేశాడని, ఈరోజు ఆయనకు వందల లారీ లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. రాజకీయాలు అనేవి హుం దాగా చేయాలని, ఎదుటి పార్టీ నాయకులపైన దిగజారుడు మాటలు మాట్లాడి స్థాయిని దిగజార్చుకోవద్దని హితవు పలికారు. బీఆర్‌ఎస్ నాయకులు యా దగిరిరెడ్డి, మోసిన్‌అలీ, కుర్ర విష్ణు, బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, రాజు, మధుసూదన్, సైదులు, బాలాజీనాయక్ ఉన్నారు.